అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు : 04

సర్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి

టీడీపీ శ్రేణులకు మంత్రి సవిత పిలుపు..

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ జూన్ 12 ప్రభాతవార్త

సర్ ఎన్నికల కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. సర్..బాధ్యాయుతమైన కార్యక్రమమని, ఎవ్వరూ నిర్లక్ష్యం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మన రెండేళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి పేరుతో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో విజయవంతం చేయడంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించారన్నారు. తాను స్థానికంగా లేకున్నా, హైబ్రిడ్ మహానాడు విజయంతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వహణలో నియోజక వర్గం నుంచి గోరంట్ల మండలం మొదట స్థానంలో నిలవగా, పరిగి మండలం ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. 20 ఏళ్ల తరవాత జరుగుతున్న సర్ అనే ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలపైనా, నాయకులపైనా ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. సర్ కార్యక్రమం దేశ భవిష్యత్తుకు కీలకమన్నారు. అర్హులను ఓటర్లుగా చేర్చే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఓటు అనే ఆయుధంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగలిగందన్నారు. అవకతవకలకు, అనర్హులు ఆస్కారం లేకుండా టీడీపీ కార్యకర్తలందరూ బాధ్యతాయుతంగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. పెనుకొండ మున్సిపాల్టీ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు తీసుకొచ్చానని మంత్రి సవిత తెలిపారు. మున్సిపాల్టీలో కూటమికి సరైన మెజార్టీ లేకపోవడంతో, వైసీపీ కౌన్సిలర్లతో ఆడిందే ఆటగా మారిందన్నారు. తాను తీసుకొచ్చిన నిధులతో పనులు చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. చివరికి ప్రత్యేక జీవో తీసుకొచ్చి తాను తీసుకొచ్చిన నిధులతో పనులు చేస్తానని హెచ్చరించడంతో వైసీపీ కౌన్సిలర్లు దారికొచ్చారన్నారు. పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి ప్రభుత్వం కౌన్సిలర్ల మెజార్టీ ఉంటే ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితులు ఉండేవి కావన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉండే ఓటర్లను గుర్తించి, వైసీపీ గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిందని మంత్రి సవిత మండిపడ్డారు. ఇటువంటి అభివృద్ధి ఘాతుక చర్యలకు పాల్పడకుండా ఉండేలా, అనర్హులను మాత్రమే ఓటర్లు చేర్చే బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కేశవయ్య, డివి ఆంజనేయులు, శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసిలు చల్లపల్లి రామకృష్ణ, బీచ్గానిపల్లి బాలాజీ, ఐదు మండలాల కన్వీనర్లు, సింగల్ విండో చైర్ పర్సన్ లు, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, కృష్ణమూర్తి, వివిధ మండలాలకు చెందిన టిడిపి మహిళా నేతలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన టిడిపి నాయకులు కార్యకర్తలు

నేడు తాడిపత్రిలో హై టెన్షన్

- వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు నిరసన కార్యక్రమం
- అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టిడిపి బైక్ ర్యాలీ
- అనుమతి ఇవ్వాలని పోలీసులకు వినతి పత్రాలు అందించిన ఇరు పార్టీలు
- ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటా టౌన్ సిఐ

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 11 ప్రభాతవార్త

అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తాడిపత్రిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుంచి ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వరకు టిడిపి బైకు ర్యాలీని శుక్రవారం చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెడుతూ వెన్నుపోటు పొడుస్తోందని వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పురస్కరించుకుని తాడిపత్రిలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. ఇరువర్గాలు పోటాపోటీన ఒకరు విజయోత్సవ బైక్ ర్యాలీ మరొకరు వెన్నుపోటు నిరసన కార్యక్రమం చేపట్టనుండడంతో తాడిపత్రిలో హై టెన్షన్ నెలకొంది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు తాము చేస్తున్న కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు వినతి పత్రాలు అందచేశారు. పోలీసులు ఇరు పార్టీల నాయకులతో వినతిపత్రాలు తీసుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఇప్పటివరకు ఏ పార్టీ వారికి అనుమతి ఇవ్వలేదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటామని టౌన్ సిఐ ఆరోహణరావు పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం తాడిపత్రిలో జరిగిన ఘర్షణలో ఇరు పార్టీలకు సంబంధించి పెద్దఎత్తున బాహాబాహీ తలబడడంతో ఘర్షణలు అదుపులోకి రావడానికి మూడు రోజుల సమయం పట్టింది. ఇరు పార్టీలకు చెందిన చాలామంది పార్టీ కార్యకర్తలపై పిడి యాక్ట్ నమోదు చేసి పంపడంతో తాడిపత్రిలో శాంతియుత వాతావరణం నెలకొంది. వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యేగా ఉన్న పెద్దారెడ్డి ఓటమి తరువాత తాడిపత్రికి రావడానికి చాలాసార్లు ప్రయత్నించినా టిడిపి నాయకులు అడ్డుకోవడంతో ఆయన తాడిపత్రికి రావడానికి దాదాపు ఏడాదిన్నరకాలం పట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొన్ని షరతులతో కూడిన అనుమతితో పోలీసులు పెద్దారెడ్డిని తాడిపత్రిలో ఉండడానికి అనుమతించారు.

ఈ నేపథ్యంలో ఇరు పార్టీల వారు కార్యక్రమాలు చేపట్టి ఎదురెదురుగా వస్తే వారిని అదుపు చేయడానికి పోలీసులకు సాధ్యమయ్యే పని కాదని అర్థమవుతుంది. 2024 ఎన్నికల్లో జిల్లా ఎస్‌పి సమక్షంలోనే పెద్దఎత్తున రాళ్లు విసురుకున్న విషయాన్ని ఇప్పటికీ తాడిపత్రి ప్రజలు చర్చించుకుంటూనే ఉన్నారు. శుక్రవారం ఇరు పార్టీలు చేసే కార్యక్రమాలకు పోలీసులు అనుమతిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- సమన్వయంతో పని చేయండి - జడ్పి సిఇఓ విజయలక్ష్మి

అనంతపురం సిటీ, జూన్ 11 ప్రభాతవార్త

కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జడ్పి సిఇఓ విజయలక్ష్మి సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలోని ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న ఏఓలతో జడ్పిసిఇఓ విజయలక్ష్మి గురువారం జడ్పి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కార్యాలయ ఏఓలు ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా కోర్టు కేసుల విషయంలో నిర్లక్ష్యం వద్దని ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని సమీక్షించుకోవాలని సూచించారు. అదే విధంగా ఆర్టిఐ దరఖాస్తులు, పిజిఆర్ఎస్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా నిధుల వ్యయం వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుచేయాలని సూచించారు. మండలపరిషత్ ఖాళీపోస్టులను త్వరలోనే భర్తీ చేసి సిబ్బంది కొరతను లేకుండా చూస్తామని పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణలో ఏఓలే కీలకమని సూచించారు. కింది స్థాయి సిబ్బందితోపాటు ఉన్నతాధికారుల సమన్వయంతో పని చేసి సంస్థకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. పరిపాలన పరంగా సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఓలు జడ్పి సిఇఓ విజయలక్ష్మిని కలిసి శాలువా వేసి, పుష్పగుచ్చం అందించి అభినందించారు.

జడ్పి సిఇఓని సన్మానిస్తున్న ఏఓలు

32 సంవత్సరాల నుంచి కాపాడుతూ వస్తున్న స్థలాలు మీకు అప్పగిస్తున్నాను

- దయచేసి మీరు ఇళ్లు నిర్మించుకోండి - వంద మంది బీడీ కార్మికులకు ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

ఇంటి పట్టా అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ,అందుకున్న ఇంటి పట్టాలు చూపుతున్న బీడీ కార్మికులు

తాడిపత్రిఅర్బన్, జూన్ 11 ప్రభాతవార్త

గత 32 సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉన్న మా పెదనాన్న జె.సి దివాకర్‌రెడ్డి తాడిపత్రిలో ఉన్న బీడీ కార్మికులు నివసించడానికి హుస్సేనాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి స్థలాలను మంజూరు చేయించినా పట్టణానికి దూరంగా ఉన్నాయని అక్కడ నిర్మాణాలు చేపట్టలేదని, ఆ స్థలాలను కేటాయించిన లబ్ధిదారుల కోసం తమ కుటుంబం కాపాడుతూ వస్తోందని గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటి పట్టాలను రద్దుచేసి వేరేవారికి ఇవ్వడానికి ప్రయత్నిస్తే తాము కోర్టుకు వెళ్లి పిటిషన్ వేసి ఆ స్థలాలను కాపాడామని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడిపత్రి మండలం హుసేనాపురం గ్రామపంచాయతీ పరిధిలో బీడీ కార్మికులకు ఇచ్చిన ఇంటి పట్టాలను గృహ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో ఉన్న బీడీ కార్మికులు, పేదలకు గత 32 సంవత్సరాల క్రితం మంజూరైన స్థలాలను తమ కుటుంబం కాపాడుతూ వస్తోందని ప్రస్తుతం ఆ స్థలంలో దాదాపు వంద మందికి ఇంటి నిర్మాణ రుణాలను మంజూరుచేసి నిర్మాణంచేపట్టేలా కృషిచేయడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు కేటాయించిన స్థలాల పట్టాలను రద్దు చేసి ఇతరులకు అప్పగించే ప్రయత్నాలు జరిగాయని అయితే ప్రజలకు అన్యాయం జరగకుండా తాము న్యాయపోరాటం చేసి కోర్టు ద్వారా స్టే ఉత్తర్వులు తీసుకువచ్చామని వెల్లడించారు. ప్రజల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, ఒక్క పట్టా కూడా రద్దు కాకుండా నిరంతరం పోరాడామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సొంతింటికలను సాకారంచేయడం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రెండు సెంట్ల స్థలంతో పాటు 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. అలాగే కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇంటి స్థలాలు మంజూరైన వారంతా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ షేక్షావలి, ఎంపిడిఓ చలపతి, తహశీల్దార్ రవిచంద్ర, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ తిరుపాల్‌రెడ్డి, ట్రాన్స్‌కో రూరల్ ఏఈ రాజారాం, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు టాటా హాజీబాష, సీనియర్ నాయకులు నియాజ్‌బాషా, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్, టిడిపి నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పారదర్శకమైన రీతిలో రూపొందించడమే లక్ష్యం

సర్ ను విజయవంతం చేయండి కలెక్టర్ శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఓటర్ల జాబితా ఖచ్చితత్వంతో కూడిన, పారదర్శకమైన రీతిలో రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మోర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్యలతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ఐఆర్‌కి సంబంధించిన వివరాలు, కార్యాచరణ, జిల్లా ఓటర్ల జాబితాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్‌స్థాయి అధికారులు ప్రతిఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరిస్తారు. 18ఏళ్లు నిండిన ప్రతిఅర్హుడూ ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారన్నారు. అర్హులైన ఓటర్లు విస్మరణకు గురికాకుండా చూడటం, నకిలీ , వేరే ప్రాంతాలకు మారిన, మరియు మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడమే ఈ సవరణ ముఖ్య ఉద్దేశం అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువత, ట్రాన్స్‌జెండర్లు, మారుమూల ప్రాంతాల్లోని వర్గాల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సవరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేస్తూ నిరంతరం సమావేశాలు నిర్వహిస్తామని, ముసాయిదా తుది జాబితాలను పంచుకుంటామని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా మొత్తం 6 నియోజకవర్గాల్లో కలిపి 14,23,839 మంది ఓటర్లు ఉన్నారనీ, అందులో పురుషులు 7,06,751, మహిళలు 7,16,877 థర్డ్ జెండర్ 65మంది ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దే ప్రక్రియలో భాగంగా జిల్లాలో ప్రస్తుతానికి 67.44 ఓటర్ల మ్యాపింగ్, పూర్తయిందని, మిగిలిన 4,63,557 (32.56) అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, ఇతర ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండేళ్ల పాలన కానుకగా స్థానిక ప్రజలకు చంద్రబాబు పార్కు - ఎమ్మెల్యే కాలవ

పార్క్‌ను ప్రారంభించి సందర్శిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనకు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన పేరిట పార్కును పారంభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని బళ్లారిరోడ్డులోని శాంతి నగరులో రూ.40 లక్షల వ్యయంతో ఆధునికీకరించిన చంద్రబాబు నాయుడు పార్కును గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుమారు 30 సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపల్ చైర్మన్ పూజారి జితేంద్రప్ప ఆధ్వర్యంలో ఈ పార్కును ఏర్పాటు చేశారన్నారు. తరువాత సరైన నిర్వహణ లేక పార్కు ఆనవాళ్లు మాయమయ్యాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ పార్కును తిరిగి అభివృద్ధి చేయాలని నిర్ణయించి, అధికారంలోకి వచ్చిన తరువాత రూ.40 లక్షలతో సమగ్రంగా ఆధునికీకరించినట్లు చెప్పారు. పార్కు కు కొత్త రూపు తీసుకువచ్చి, పిల్లలు ఆడుకునేందుకు, కుటుంబాలు ఆహ్లాదకర వాతావరణంలో సమయం గడపడానికి అనుకూలంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ముఖ్యంగా శాంతినగర్ పరిసర కాలనీల ప్రజలకు ఇది ఉపయోగక రంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో పట్టణ శివార్ల ప్రాంతంలో నగరవనాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం దానిని మరింత అభివృద్ధి చేసే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని ఇతర పార్కులను కూడా దశలవారీగా అభివృద్ధి చేసి, రాయదుర్గం ప్రజలకు మరిన్ని ఆహ్లాదకర వేదికలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నుటకశాల హనుమంతు,భలే శంకర్ ,ఎల్లప్ప, పూజారి శివ, నాయకుల తిప్పస్వామి, మల్లికార్జున,రావుత్ రాజశేఖర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

అందరిలో క్రీడాస్ఫూర్తి పెరగాలి

- క్రీడలతో ఏకాగ్రత పట్టుదల పెరుగుతుంది - క్రీడాకారులు,విద్యార్థులకు బహుమతులు అందజేసిన మంత్రి సవిత

మాట్లాడుతున్న మంత్రి సవిత , విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ జూన్ 11 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలోని ఘనగిరి లలిత కళాపరిషత్(అఫీషియల్ క్లబ్) ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి నిర్వహించిన టెన్నిస్, చెస్, క్యారమ్స్, షటిల్ కాక్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు విన్నర్స్, రన్నర్స్‌కు గురువారం అఫీషియల్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా మంత్రి సవిత పాల్గొని బహుమతులు అందజేశారు. అలాగే పెనుకొండ మండలంలోని 9ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అఫీషియల్ క్లబ్‌ద్వారా నగదుబహుమతులు మొదటి ర్యాంకుకు రూ.2 వేలు, రెండవ ర్యాంకుకు రూ.1500/ మూడవ ర్యాంకుకు1000 ప్రకారం 28 మందికి మొత్తం రూ.41500/ నగదు బహుమతులు, మెమొంటోలు మంత్రి సవిత చేతుల మీదుగా ప్రదానంచేశారు. ఈసందర్భంగా మంత్రి సవిత మ్మ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి అందరిలో పెరగాలని, క్రీడలు విద్యార్థుల్లో మానసిక విల్లాసం, ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇంతటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తున్న అఫీషియల్ క్లబ్ కమిటీని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఫీషియల్ క్లబ్ అధ్యక్షులు కేశవయ్య, ప్రధాన కార్యదర్శి మెహర్ బాబు, జాయింట్ సెక్రటరీ కురుబ నంజుండ, క్లబ్ మెంబర్స్ ,మండల విద్యాధికారి రాఘవయ్య, గుంటూరు హైస్కూల్ హెడ్మాస్టర్ నాగార్జున, సీనియర్ టిడిపి నాయకులు మాధవనాయుడు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ క్లబ్ అధ్యక్షులు మద్దిలేటి, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి, జాన్ ప్రియనాథ్,జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు అశ్వర్థనారాయణ,మాజీ సర్పంచ్ మనోహర్, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు నీరుగంటి చంద్ర, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, కృష్ణమూర్తి, పాలడుగు చంద్ర,రఘువీర చౌదరి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 11 ప్రభాతవార్త

ప్రిన్సిపల్ హర్షలత

ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి సంవత్సరం డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. హర్షలత గురువారం తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆఫ్‌లైన్ విధానంలో స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బీఏలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, అకౌంటింగ్, బీఎస్సీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ వంటి విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎన్ఎస్ఎస్, క్రీడా సౌకర్యాలు, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవని ఆమె పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే కళాశాలలో ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హర్షలత కోరారు.

ప్రత్యేక ఓటర్ల జాబితా సవణ పై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

బ్రహ్మసముద్రం జూన్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనమునందు తహశీల్ దార్ సుమతి ఆధ్వర్యం లో బియల్ఎలకు ప్రత్యేక ఓటర్ల జాబిత సవరణపై అవగాహ న కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా తహశీల్ దార్ సుమతి మాట్లాడుతూ గ్రామాల్నయదు బియల్ఎలు ప్రభుత్వం ప్రతిపాదించిన ఓటర్ల సవణనసక్రమగా నిర్వహించాలని చనిపోయిన. గ్రామ ము వదలి వెళ్ళిన వారిని తొలగించాలని అదేవిదంగా 18సంవత్సరాలు పైబడిన వారిని చేర్పించాలని తెలియ చేసారు. ప్రతి బియల్ ఎ ఒకటికి రెండు సార్లు పరిశీలించి పారదర్శకంగానిస్ పక్షపాతంగా నిర్వహించాలని తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి ఎంపీడిఓ ఏ కాంబారే శ్వరయ్య. ఆర్ఐ నాగిరెడ్డి. బి యల్ ఎ లు.పార్టీల నేతలు పాల్గొన్నారు.

స్థానిక విద్యార్థులకు రెసిడెన్షియల్ సీట్లు ఇవ్వండి

గుమ్మఘట్ట జూన్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోనభావి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను స్థానిక విద్యార్థులకు సీట్లు కేటాయించాలని గోనభావి గ్రామస్తులు రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు దృష్టికి తీసుకొని పోయారు గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మర్యాద పూర్వకముగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు గోనబావి గ్రామంలో వలస వెళ్లేలు వంటి ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు ఆ కుటుంబాలకు సంబంధించిన పిల్లలు వారి తల్లిదండ్రులతోనే వెళ్లిపోతున్నారు వలస వెళ్లిపోతున్నటు వంటి కుటుంబ పిల్లలు నిరక్షరాసులుగా మారిపోతున్నారు కాబట్టి మాకు మండలంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థులను చదివించుట కు సీట్లు కేటాయించి స్థానికులకు అవకాశం కల్పించాలని కోరారు విద్యార్థులకు పాఠశాలలో సీట్లు కేటాయించడం ద్వారా ఏ ఒక్కరూ నిరక్షరాసులుగా మారకుండా విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదవగలరని పిల్లల చదివే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు ఈ కార్యక్రమంలో గోనభావి గ్రామస్తులు వడ్డేర సంఘం అధ్యక్షులు దుర్గేష్, హనుమంతప్ప, హనుమన్న, తిమ్మన్న, పాపారాయుడు, వీరన్న, వడ్డెర సంక్షేమ సేవా సంఘం తరపున గోనభావి గ్రామస్తులు తరపున కోరారు

బెలుగుప్ప లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం నందు ఎరువులు పంపిణీ

ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప జూన్ 11.ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బెలుగుప్ప నందు ఎరువుల పంపిణీ ప్రారంభం::ఈరోజు బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు తిశితిలీళీ పద్ధతి ద్వారా సహకార సంఘం చైర్మన్ కెంచి రాముడు, డైరెక్టర్లు ఈశ్వర్ ,లక్ష్మీబాయి మరియు టిడిపి నాయకులు మల్లికార్జున వారి ఆధ్వర్యంలో రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మరియు చైర్మన్ కెంచి రాముడు మాట్లాడుతూ ప్రభుత్వము రైతులకు అవసరమైన యూరియా డిఎపి మరియు ఇతర ఎరువులను సహకార సంఘం ద్వారా కూడా పంపిణీ చేయడం ప్రారంభించిందని, వారు వేసిన పంటకు అవసరమైన ఎరువులను తిశితిలీళీ పద్ధతి ద్వారా ఆ పంటకు అవసరమైన ఎరువులను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వరప్ప, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన కార్యక్రమం

బెలుగుప్ప జూన్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాసవీ కల్యాణ మండపం డిప్యూటీ తహసీల్దార్ గురుబ్రహ్మ ఆధ్వర్యంలో బిఎల్ఓలకు. ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ గురుబ్రహ్మ మాట్లాడుతూ గ్రామాలనందు. బిఎల్ఓలు ప్రభుత్వం ప్రతిపాదించిన. ఓటర్ల సవరణ సక్రమంగా నిర్వహించాలన. చనిపోయిన వారిని. గ్రామము వదిలి వెళ్లి న వారిని తొలగించాలని 18సంవత్సరాలు పై బడిన వారిని చేర్పించాలని తెలియ చేశారు ప్రతి బిఎల్ఓ ఒకటికి రెండుసార్లు పరిశీలించి పారదర్శకంగా. నిస్ పక్షపాతంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ .వివిధ రాజకీయ పార్టీ నాయకులు. బిఎల్ఓలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్నడిప్యూటీ తహసీల్దార్ గురుబ్రహ్మ

బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బిఎల్ఏల సమావేశంలో సమన్వయకర్త తలారి రంగయ్య

మాట్లాడుతున్న వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య

కంబదూరు, జూన్ 11 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి లో నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .వైసీపీ మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి

వైసీపీ నాయకులు కార్యకర్తలు

హనుమంతరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తలారి రంగయ్య మాట్లాడుతూ పార్టీకి మద్దతుగా ఉన్న ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదయ్యే విధంగా బూత్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతను ఓటర్ల జాబితాలో నమోదు చేయించేందుకు పార్టీలోని గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను ప్రజలకు చేరువ చేసి సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, కేంద్ర కమిటీ సభ్యుడు ఉమా మహేశ్వర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, రాళ్ల అనంతపురం భీమేష్, టౌన్ అధ్యక్షుడు వడ్డే వెంకటప్ప, అందేపల్లి రామాంజనేయులు, రాళ్లపల్లి చామంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కండి.

జన విజ్ఞాన వేదిక రాయదుర్గం జోన్ అధ్యక్షులు శివానంద పిలుపు

రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త

విజ్ఞాన పోస్టర్లను విడుదల చేస్తున్న సభ్యులు

శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించే సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదికలో చేరి భాగస్వాములు కావాలని రాయదుర్గం జోన్ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు మద్ది లేటి శివానంద పిలుపునిచ్చారు. గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామంలో సోమవారం నుండి గురువారం వరకు నాలుగు రోజులపాటు గుమ్మగట్ట మండలం జెవివి అధ్యక్షులు తిప్పే స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమ్మర్ క్యాంపు లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, సైన్స్ ఆవశ్యకత, గణితంలో చతుర్విధ ప్రక్రియ, డ్రాయింగ్, పాటలు, పద్యాలు పాటిస్తూ వారిలో నూతన సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివానంద మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జోన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నేటి నుండి 15 రోజులపాటు జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ దృక్పథం, సైన్స్ పట్ల అవగాహన, సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరు జె వి వి సభ్యత్వ నమోదును తీసుకొని జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. శిక్షణ శిబిరంలో సభ్యత్వ నమోదు పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జె వి వి సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, జగదీష్, మద్దిలేటి ప్రభాకర, మారెన్న తాడూరి రామదాసు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు విరాళం..వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ జూన్ 11 ప్రభాతవార్త

విరాళం వితరణ చేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప లోకహిత వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ కు గురువారం రాయదుర్గం పట్టణంలోని హనుమాన్ సాయి షాపింగ్ కాంప్లెక్స్ లో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న సభ్యులతో కలిసి ఆయన రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేశారు. గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా కమిటీ సభ్యులు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ విషయం ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో కలిసి లోహిత వెల్ఫేర్ ఫౌండేషన్ తరపున డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటు కోసం కమిటీ సభ్యులకు రూ.5,100లు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం రచించి హక్కులు, రిజర్వేషన్లు, ఓటు హక్కు తదితర సదుపాయాలు కల్పించిన మహానుభావుడని అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహం ఏర్పాటుకు అవకాశం కల్పించినందుకు తనకెంతో ఆనందదాయకంగా ఉందని ఆయన తెలిపారు. విరాళం అందుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమిటీ సభ్యులు ఓబులేసు ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత, రాజకీయాల కతీతంగా తన వంతు సహాయంగా విరాళం అందించి మానవతా దృక్పథం ను చాటుకున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ చైర్మన్‌గా పరిగి వేణుగోపాలరావు

-ఆలయంలో ఘనంగా చైర్మన్ బాధ్యతల స్వీకరణ

లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త

ప్రమాణస్వీకారం అనంతరం ధర్మకర్తల మండలి చైర్మన్‌తో కూటమి నేతలు

లేపాక్షి వీరభద్రాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పరిగి వేణుగోపాలరావు గురువారం ఆలయంలో సభ్యులు ఎంపిక చేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ధర్మకర్తల మండలి సభ్యులు నరసప్ప, త్రివేణి, మహేంద్రనాథ్, అంగడి అంజినప్ప, బెంగళూరు లక్ష్మీదేవమ్మ, పుష్పలత, పరిగి వేణుగోపాలరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యులు పరిగి వేణుగోపాలరావును ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరెన్నిక గన్న లేపాక్షి వీరభద్రాలయానికి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం కత్తి మీద సాము వంటిదన్నారు. ఆలయ అభివృద్ధికి, పర్యాటకులను ఆకట్టుకునేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. సనాతన సాంప్రదాయాలు, దైవభక్తి కలిగిన పరిగి వేణుగోపాలరావు చైర్మన్‌గా ఎంపిక కావడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి అధిక అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, నాయకులు సూర్యప్రకాష్, వీరశేఖర్, సిరివరం కృష్ణప్ప, జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన నాయకులు లోకేష్, బాలాజీ, బిజెపి నేతలు రమేష్‌రెడ్డి, ఆదర్శ్, పార్థసారథిలతో పాటు అధిక సంఖ్యలో కూటమి నేతలు పాల్గొన్నారు.

11 మంది జూదరులు అరెస్ట్ – రూ.35,130 స్వాధీనం

చిలమత్తూరు, జూన్ 11 ప్రభాతవార్త

అదుపులోకి తీసుకున్న జూదరులను చూపుతున్న ఎస్ఐ

చిలమత్తూరు మండలం నంజిరెడ్డిపల్లి క్రాస్‌లో జూదమాడుతున్న వారిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి జూదమాడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 35,130 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి-డిఎస్‌పి శ్రీనివాస్

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాస్

గుంతకల్లు, జూన్ 11 ప్రభాతవార్త

గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిఎస్‌పి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో డ్రగ్స్ నిర్మూలనపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ బావి తరాల భవిష్యత్తు కోసం డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. గుంతకల్లు అతిపెద్ద

హాజరైన ఆటో డ్రైవర్లు

రైల్వే జంక్షన్ కావడంతో ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని తెచ్చి ఇక్కడ విక్రయించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లు రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులను చేరవేసే క్రమంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచడం జరుగుతుందన్నారు. 2 కిలోల గంజాయి పట్టించిన వారికి 5 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలతో పాటు, గంజాయి రవాణా, విక్రయాలపై గట్టి నిఘా ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్, ఎక్సైజ్ సిఐలు బి.మనోహర్, వంశీకృష్ణ, జి.శివసాగర్, రూరల్ ఎస్ఐ బాలముని, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలి -ఆర్డీవో వసంత్ బాబు

శెట్టూరు, జూన్ 11ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంత బాబు

ఓటర్ జాబితా నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయాలని ఆర్డీవో వసంత్ బాబు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వో) సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్‌వోలకు సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ జిలాని భాష డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ఐ గౌతమ్, వీఆర్వోలు, వివిధ గ్రామాల బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, అవసరమైన సూచనలు అందించారు.

నేడు మ్రోగనున్న బడి గంటలు..!

-వేసవి సెలవుల అనంతరం నేడు పాఠశాలల పునః ప్రారంభం

-నేచి నుంచి విద్యార్థులకు పంపిణీ కానున్న విద్యామిత్ర కిట్‌లు

ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త

పాఠశాలకు సరఫరా అయిన పాఠ్యపుస్తకాలు

వేసవి సెలవుల అనంతరం నేడు పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా గడిచిన రెండు మూడు రోజులుగా పాఠశాలలను తెరిచి శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే మండల కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు ఇతరత్రా వస్తువులతో కూడిన విద్యామిత్ర కిట్లను సరఫరా చేయగా మండల విద్యాశాఖ వాటిని పాఠశాలలకు చేర్చింది. విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లో బ్యాగులు మినహా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్, డిక్షనరీ, యూనిఫామ్, బెల్ట్, బూట్లు సరఫరా అయినట్లు సమాచారం. మండలంలో 66 పాఠశాలలు ఉండగా ఇందులో 43 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 21 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1 నుంచి 10వ తరగతి వరకు 9,712 మంది విద్యార్థులు చదువుకొంటుండగా వారికి పూర్తి స్థాయిలో 38,176 పాఠ్యపుస్తకాలతో కూడిన విద్యామిత్ర కిట్లు సరఫరా అయినట్లు మండల విద్యాధికారి-2 రమాదేవి తెలిపారు. కాగా శుక్రవారం నుండి విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేయనున్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

-నూతన అధ్యక్షులుగా కె.వేదమూర్తి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.వేదమూర్తి, కార్యదర్శి కె.శ్రీధర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ బి.హర్షవర్ధన్

ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త

2026-27 సంవత్సరానికిగాను ఉరవకొండ లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నికైంది. క్లబ్ అధ్యక్షులుగా కె.వేదమూర్తి, కార్యదర్శిగా కె.శ్రీధర్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ బి.హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని స్థానిక క్లబ్ భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఈ మేరకు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ జూలై 1 నుంచి బాధ్యతలు చేపడుతుందని క్లబ్ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యులు మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరి సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం జరుగుతుందన్నారు. కాగా క్లబ్ ఆవిర్భావం నుండి కూడా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య, కంటి, గుండె, తదితర వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎందరికో కంటి చూపును, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ అనాథలు, పేదలు, నిరాశ్రయులకు చేయూతనందిస్తూ ప్రజల మన్ననలను చురగొంటున్న విషయం తెలిసిందే.

ఉర్దు ప్రాథమిక పాఠశాల స్థలంపై వివాదం..!

- శిథిలమైన పాఠశాల మరమ్మతులను అడ్డుకున్న స్థల దాతల కుటుంబ సభ్యులు - విద్యార్థులే లేని పాఠశాలకు మరమ్మతులు ఎందుకని స్థలం అప్పగించాలని వాదన - వివాదం మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్‌కు చేరిన వైనం, కొనసాగిన పనులు - 20 మంది విద్యార్థులు, ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉన్నారన్న ఎంఈవో



మరమ్మతు పనులు జరుగుతున్న మండల పరిషత్ ప్రాథమిక ఉర్దు పాఠశాల

ఉరవకొండ, జూన్ 11 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని 6వ వార్డులోగల మండల పరిషత్ ప్రాథమిక ఉర్దు పాఠశాల (కోట) స్థలంపై వివాదం చెలరేగడం చర్చనీయాంశంగా మారింది. పాఠశాల పైకప్పు శిథిలం కావడంతో మండల పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలతో నూతన పైకప్పు ఏర్పాటు జరుగుతుండగా పనులను స్థల దాతల కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో వివాదం కాస్త మండల పరిషత్, ఆపై పోలీస్ స్టేషన్ చేరింది. వివరాల్లోకి వెళితే... దాదాపు 40 సంవత్సరాల క్రితం అక్కడ ఉర్దు ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థానిక బళ్లారి మహబూబ్ సాబ్ తల్లి హోన్నూర్‌బీ దాదాపు 3 సెంట్ల స్థలాన్ని మండల పరిషత్‌కు దానంగా అందించారు. దీంతో అక్కడ పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించగా నాటి నుంచి నేటి వరకు పాఠశాలను నడుస్తోంది. ప్రస్తుతం పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుకొంటుండగా ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే సదరు పాఠశాల పైకప్పు శిథిలం కావడంతో విద్యార్థుల భద్రత దృష్ట్య గత విద్యా సంవత్సరం ఆగస్టు నుంచి పాఠశాలను 4వ వార్డు లాలుస్వామి గుడివద్దగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోకి మార్చారు. ఈ క్రమంలోనే శిథిలమైన ఉర్దు పాఠశాల పైకప్పు మరమ్మతులకు ఇటీవల మండల పరిషత్ ద్వారా 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో వారం పది రోజులుగా పనులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే స్థల దాతల కుటుంబ సభ్యులు పైకప్పు మరమ్మతు పనులను అడ్డుకొని విద్యార్థులే లేని పాఠశాలకు మరమ్మతులు ఎందుకని మా స్థలాన్ని మాకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేయడంతో వివాదం నెలకొంది. గురువారం పనులను మరొకమారు స్థల దాతల కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో విషయాన్ని ఎంఈవో ఈశ్వరప్ప ఎంపీడీవో రవిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వివాదం పోలీస్ స్టేషన్ చేరగా పోలీసు అధికారులు మరమ్మతు పనులు అడ్డుకొంటున్న దాత కుటుంబ సభ్యులను స్టేషన్‌కు రప

ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్‌తో మిశ్రమ పంటల సాగు

గార్లదిన్నె,జూన్ 11, ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలం పాపినేపాల్యం గ్రామంలో రైతు ప్రతాప్ గౌడ్ పొలంలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కంది, ఆముదం, పెసర, జొన్న, సజ్జ తదితర ఐదు రకాల ప్రధాన పంటల విత్తనా లను మిశ్రమంగా కలిపి గొర్రుతో విత్తడం జరిగింది. విత్తనాలకు బీజామృతం, బంక మట్టి, ఘన జీవామృతం, బూడిదతో ప్రత్యేకంగా పెల్లేటైజే షన్ ప్రక్రియ చేపట్టారు. పెల్లేటైజేషన్ చేయడం వల్ల విత్తనాలు బెట్టకు గురికాకుండా, తెగుళ్లను తట్టుకుని నేలలో నిల్వ ఉండే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏకపంట సాగు చేస్తే నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, మిశ్రమ పంటల సాగు ద్వారా ఒక పంట దెబ్బతిన్నా మరో పంట ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చని సోమశేఖర్ సూచించారు. రాబోయే ఐదు రోజుల పాటు వర్ష సూచనలు ఉన్నందున రైతులు పరిస్థితులను గమనించి ఏకపంటకు బదులుగా మిశ్రమ పంటల సాగును చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి హరి, వీహెచ్ఏ నాగలత, జెడ్‌బీఎన్ఎఫ్ సిబ్బంది నందిని, వెంకటరామిరెడ్డి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ధనప్రాప్తి కలుగుతుందన్నది భక్తుల ప్రగాఢ నమ్మకం - ఘనంగా లక్ష్మి కుబేర వ్రతం

పామిడి, జూన్ 11 ప్రభాతవార్త

సంపదకు అధిదేవతైన లక్ష్మిదేవి ఆ సంపదను కాపాడే కుబేరుడిని కలిపి లక్ష్మి కుబేర వ్రతంలో పూజించటం ద్వారా రుణభాధలు తొలగిపోయి ధనప్రాప్తి కలుగుతుందన్నది భక్తుల ప్రగాఢ నమ్మకం అని శ్రీ కన్యకాపరమే శ్వరి దేవాలయ అర్చకులు రఘునాథశర్మ పేర్కొన్నారు.

పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో అధిక జ్యేష్ఠమాసం పరమ ఏకాదశిని పురష్కరించుకుని గురువారం ఆర్యవైశ్య మాతృమండలి వారు లక్ష్మి కేబేర వ్రతంను ఘనంగా నిర్వహిం చారు. వందలాది భక్తాదులు అర్చకుల వేదమంత్రాల మధ్య 33 రకాల పిండి వంటలను అమ్మవారికి నివేదిస్తూ అత్యంత భక్తిభావంతో లక్ష్మి కుబేర వ్రతాన్ని ఆచరించి మహామంగళహారతి గావించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. లక్ష్మి కుబేర వ్రతం అనేది అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు, వ్యాపార అభివృద్ధి కోసం ఆచరించే ఒక పవిత్రమైన పూజా విదానం అన్నారు.

.లక్ష్మి కుబేర వ్రతాన్ని ఆచరిస్తున్న ఆర్యవైశ్య మాతృమండలి మహిళలు.

అమ్మవారికి నివేదించిన 33 రకాల పిండి వంటలు.

తహశీల్దారుని సన్మానించిన తెదెపా నాయకులు

తహశీల్దారుని సన్మానిస్తున్న తెదెపా నాయకులు

అనంతపురం రూరల్ , జూన్ 11 ప్రభాతవార్త

కూడేరు మండల తహసీల్దార్‌గా నియమితులైన మోహన్ కుమార్‌ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ రైతు లు, పేద ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఈ క్రతువులో తాము అధికారులకు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేలలా సిద్ధంగా ఉంటామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, నాగరాజు, నాగేంద్ర, రాఘవేంద్ర, జిలాన్, వెంకటరాముడు, సంగప్ప, సుంకన్న, నారాయణ, మహేష్, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుని కలిసిన కార్యదర్శులు

అనంతపురం రూరల్, జూన్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కి విచ్చేసిన ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్‌ని, ప్ర ధాన కార్యదర్శి డి వి రమణలను గురువారం కలిసిన ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య సభ్యులు, అనంతపురం జిల్లా. రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్ రావు,కార్యదర్శులు రాఘవ, సురేష్, ఈశ్వర్,మల్లికార్జున మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.

ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన కార్యదర్శులు

ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లకు ఎస్పీ అవగాహన కార్యక్రమం

జిల్లా ఎస్పీతో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్‌లలతో జిల్లా ఎస్పీ మీటింగ్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ హాజరుకాగా.. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్పీస్కూల్స్‌లో భద్రతా నియమాలు, రోడ్డు సేఫ్టీ నియమాలు, విద్యార్థుల మాదక ద్రవ్యాల సమస్య, మానసిక సమస్యలు, ఈవ్ టీజింగ్, ఫోక్స్ చట్టం తదితర వాటి గురించి తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మన ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ముఖ్యంగా నకిలీ విద్యార్థి సంఘాల దందాల గురించి అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు విషయంలో జరిగిన కేసుల గురించి వారికి తెలియజేయడం జరిగింది. వారు విని సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మీకు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తనకు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చు వెంటనే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. వారికి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

సిపిఐ రాష్ట్ర శిక్షణ తరగతుల్లో పాల్గొన్న డి.చిన్నప్ప యాదవ్

రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల్లో డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

ఎన్టీఆర్ జిల్లా పెనుబంచి ప్రోలులో జరుగుతున్నటువంటి సిపిఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల్లో రెండవ రోజు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ, దాని పర్యవసనాలు క్షుణ్ణంగా తెలియజేయడం జరిగిందన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

కదిరి, జూన్ 11 ప్రభాతవార్త

కదిరిలో ఉద్యోగల పేరుతో మోసాలకు పాల్పడ ఎతున్న శ్రీనివాసులు నాయక్ పై పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి గురువారం కేసు నమోదు చేశారు. రైల్వే డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని రమణప్ప, వెంకటేష్‌ల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేశాడు. అయితే నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆర్డర్ కాపీని రైల్వే అధికారులకు ఇవ్వగా నకిలీదని తేల్చేశారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను ఆశ్రయించారు. ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో పట్టణానికి చెందిన శ్రీనివాసులు నాయక్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా శ్రీనివాసులు నాయక్ అనే వ్యక్తి యోగా టీచర్లు, పోస్టల్ డిపార్ట్మెంట్, రైల్వే డిపార్ట్మెంట్లలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పెద్ద ఎత్తున లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని మోసం చేశాడు. ఇప్పటికే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కదిరితో పాటు పుట్టపర్తి ఇతర ప్రాంతాలలో శ్రీనివాసులు నాయక్ చేతిలో మోసపోయిన బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు సమాచారం.



బాధితునికి ఇచ్చిన నకిలీ ఆర్డర్ కాపీ

2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త

2010కు ముందు చట్టబద్ధంగా నియమితులైన ఉపాధ్యాయుల సేవా హక్కులు, సీనియారిటీ, పదోన్నతులు, ఇతర చట్టబద్ధ ప్రయోజనాలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి 23 ఆగస్టు 2010న జారీ చేసిన నోటిఫికేషన్ 29 మే 2026న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు నేపథ్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొందన్నారు. 2010కు ముందు అప్పటి నిబంధనలు, అర్హతలు మరియు ఎంపిక విధానాల ప్రకారం నియమితులైన ఉపాధ్యాయులకు తర్వాత ప్రవేశపెట్టిన అర్హతను వర్తింపజేయడం సహజ న్యాయం, సమానత్వం మరియు న్యాయనిశ్చితి సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జె. కళ్యాణి, ఇ.ఎర్రిస్వామి పిలుపునిచ్చారు

వైఎస్ఆర్‌సిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి నియామకం

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ ఆర్‌సిపి అధినేత జగన్ మోహ న్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజ కవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ నిర్ణయం మేరకు శింగనమల నియోజకవరా ్గనికి చెందిన ఏ.మధుసూధన్‌రెడ్డిని వైఎస్ఆర్‌సిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర, జిల్లా రైతు విభాగం అధ్యక్షులకు, నాయకులు మధుసూధన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.



మధు సూధన్‌రెడ్డి

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై అవగాహన

మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు

హాజరైన బిఎల్ఎలు, బూత్ కన్వీనర్లు

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని దుర్గాం జినేయ స్వామి కళ్యాణ మండ పంలో గురువారం తెలుగుదేశం పార్టీ బిఎల్ఓ బూత్ కన్వీనర్లతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారి పాత ఓటర్ల పేర్లు అన్ని జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓ, బూత్ కన్వీనర్లపై ఉందని ఆయన తెలిపారు. జూన్ 15 నుంచి జులై 14వ తేది వరకు నెల రోజులపాటు బూత్‌స్థాయి కన్వీనర్లు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. అధికారులతో కలిసి ఇంటింటికీ తిరిగి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఫ్యామిలీ ట్రీ పేరుతో ఒకే ఇంటి పేరు కలిగిన ఓటర్లు అన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ నాగభూషణ, ఆయకట్టు అధ్యక్షులు బి.సత్యనారాయణ, క్లస్టర్ 3, 4 ఇన్‌చార్జ్‌లు ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్‌పి.వీరాంజినేయులు, పెరవలి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, బిఎల్ఏలు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

14న లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరం

- డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావ్

పామిడి, జూన్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం నందు ఈనెల 14న ఆదివారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అద్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అద్యక్షులు రఘువీర్‌రావు గురువారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపారు. ఉచిత కంటి మెగా వైద్యశిభిరంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైన మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేస్తారన్నారు. ఆపరేషన్లకు రెఫర్ అయిన వారిని బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్లు ప్రత్యేక బస్సుల్లో తీసుకెళ్ళి ఆపరేషన్లు చేసిన తరువాత తిరిగి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రఘువీర్‌రావు కోరారు.

డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావ్.

వైఎస్ఆర్‌సిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా చాగంటి గురుమూర్తిరెడ్డి

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ నిర్ణయం మేరకు మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందినచాగంటి గురుమూర్తిరెడ్డిని వైఎస్ఆర్‌సిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమించారు. ఈ నియామకంకు సహకరించిన వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు చాగంటి గురుమూర్తి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఇక నుంచి మరింతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

చాగంటి గురుమూర్తి రెడ్డి

వైఎస్ఆర్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రవాస భారతీయుల విశ్వాసం

- వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

ప్రవాస భారతీయులతో కలిసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి

: వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాస భారతీయులు

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వివిధ దేశాలకు చెందిన పలువురు ప్రవాస భారతీయులు వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయంతో ఎన్ఆర్ఐ ఎస్ విత్ జగన్ వేదికలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ వేదికలో యునైటెడ్ కింగ్‌డంకు చెందిన మాలపాటి భాస్కర్, గరికపాటి యశ్వంత్, హరీష్‌రెడ్డి, మహ్మద్ అక్రం నూరిష, షేక్ అబిదా సుల్తానా, షేక్ కాసియాబేది, ఆస్ట్రేలియాకు చెందిన ప్రసన్నకుమార్‌రెడ్డి, ఐర్లాండ్‌కు చెందిన సందీప్ శామ్యూల్, చంద్ర, జర్మనీకి చెందిన శ్రీకాంత్‌రెడ్డి తదితరులు నూతన సభ్యులుగా చేరారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాస భారతీయులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో ముందుకు వస్తున్నారన్నారు.

.గ్రంథాలయ సెస్ వసూలు చేయండి

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెస్ వసూలు చేయాలని గ్రంథాలయ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రంగన్న, పాఠకులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి జె.శివ ప్రసాద్

టిడిపి నుంచి పలువురు వైఎస్ఆర్‌సిపిలోకి చేరిక

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిన వారితో నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్

శింగనమల, జూన్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామ పంచాయితీలో పలువురు టిడిపి నాయకులు, వారి కుటుంబాలు గురువారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదరి ్శ తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ సమక్షంలో 10 కుటుంబాలు వైఎస్ఆర్‌సిపి తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్‌సిపి పార్టీ లో చేరిన వారిలో బి.రవీంద్రనాథ్‌రెడ్డి, అమర్‌నాథ్, రామాంజినేయులు,అరున్‌కుమార్‌రెడ్డి, రమేన్, ఆదినారాయణ, బి.శ్రీనివాసులు, వంశీ, ధనుంజయ్‌రెడ్డి, వేణుగోపాల్, పి.వెంకటరమణ, బాలచంద్ర, డాక్టర్ వెంకటేష్, నాగేంద్ర తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి, బుక్కరాయ సముద్రం జడ్పిటిసిసభ్యులు నీలం భాస్కర్, బోయ నరేష్, శంకర్, సుంకన్న, బాలగంగిరెడ్డి, మాజీ ఉప సర్పంచు గంగిరెడ్డి, ఉల్లికల్లు ఆదినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన నీరజ, తుమ్మల సూరి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో నీరజ, తుమ్మల సూరిలు

అనంతపురం కల్చరల్, జూన్ 11 ప్రభాతవార్త

అనంతపురం మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్, న్యాయవాది నీరజ, ఆమె భర్త తుమ్మల సూరిలు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అనంతపురం నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

యల్లనూరు, జూన్ 11 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కరుణసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన తెలియచేశారు.

ఎంపిడిఓ కరుణ సాగర్

సిపిఐ నాయకుడు బషీర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

సిపిఐ నాయకుడు బషీర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జె.సి

యాడికి, జూన్ 11 ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న యాడికి మండల సిపిఐ సీనియర్ నాయకుడు జూటూరు బషీర్‌ను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యే ఆయన స్వగృహానికి వెళ్లి బషీర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు రుద్రమనాయుడు, జూటూరు అబ్దుల్‌రజాక్, విశ్వనాథ్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డి, తిరంపురం నీలకంత, ఉపేంద్రనాయుడు, శేఖర్, వెలిదండ్ల ఆదినారాయణ, చంద్ర, కోడూరు నీలకంఠారెడ్డి, తదితరులు బషీర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

ప్రధాని నరేంద్రమోడీ 12 ఏళ్ల పాలనపై ప్రత్యేక పూజలు

అమడగూరు, జూన్ 11 ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సుపరిపాలన 12 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు ప్రధానిగా ఎన్నికై 4,399 రోజుల పాటు దేశానికి సేవలందిస్తుండడం పట్ల మండల బిజెపి నాయకులు అమడగూరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం దేశానికి మరింత సేవ చేయాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా వుంటూ దేశ ప్రధానిగా గెలుపొంది ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందని, దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాంటి నాయకుడికి దేశ ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. గత 12 సంవత్సరాల కాలంలో ప్రతి పేద కుటుంబానికి ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత, రైతులకు అనేక సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల రాష్ట్ర కోకన్వీనర్ ఎస్.హనుమంత్‌రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి సురేంద్రరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఐ.రాము, సుబ్బిరెడ్డి, ఉత్తప్ప, మెరువ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అమడగూరు, జూన్ 11 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ పాఠశాలలో గురువారం తిరుపతి రమాదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కానవచ్చింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వందలాది మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి వచ్చే వారికి ఉచిత బస్సు సౌకర్యం భోజన వసతి వైద్య సౌకర్యాలు కల్పిస్తామని డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వెంకటేష్, ప్రవీణ్‌కుమార్, మహిళా డాక్టర్లు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి హాజరైన దృశ్యం

IN THE COURT OF THE Ist ADDL. DIS

04ATP11.qxd:04ATP11.qxd 12/06/26 10:50 PM Page 1

ఖరీఫ్‌లో మెరుగైన దిగుబడులే లక్ష్యంగా పనిచేయండి

రైతులకు సరైన సమయంలో సహకరించండి - ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జూన్ 11 ప్రభాతవార్త

ప్రస్తుత ఖరీఫ్ లో ఎల్ నినో ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన పంట దిగుబడులు సాధించేలా పంటల సాగు విధా నంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలు సకాల ంలో ఇవ్వాలని వ్యవసాయ సిబ్బందిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వ్యవసాయ అధికారులు, సిబ్బందితో ఖరీఫ్ సాగు పై గురువారం ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతుల కు అందేలా చూడాలన్నారు, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉంటాయన్న నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో తదనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ముఖ్యంగా వేరుశనగకు ప్రత్యామ్నా యంగా కంది, ఆముదం సాగు వైపు రైతులు ముగ్గు చూపుతున్నారని, వీటితో పాటు ఉలవ, కొర్ర పంటలను ప్రోత్సహిస్తూ తగిన సాంకేతిక సల హాలు ఇవ్వాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పండించే పంటల విషయంలో సకాలంలో అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తే, అధిక దిగుబడులు సాధించ డానికి వీలవుతుందన్నారు.

బొమ్మనహాల్ , కనేకల్ మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నందున యూరియా కొరత రాకుండా ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళి కలతో నివేదికలు పంపాలన్నారు. రైతు సేవా కేంద్రాలు, రైతు సహకార పర పతి సంఘాల ద్వారా ఎరువుల విక్రయాలు అధిక మోతాదులో పారదర్శకం గా జరిగేలా చూడాలన్నారు. సబ్సిడీ విత్తనాల విషయంలో ముంద స్తు ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలన్నారు. ప్రతి రైతు ఏ రకం పంట, ఎంత విస్తీర్ణం లో సాగు చేశారో తప్పని సరిగా వాటి వివరాలు ఈ క్రాపింగ్‌లో పొం దుపరచాలన్నారు. ప్రభు త్వం ద్వారా రైతులకు అందే రాయి తీలు, ఇతర సహాయం అర్హులైన వారికి అందించాలన్నారు. నియోజకవర్గంలో వివిధ పంటల సాధారణ సాగు విస్తీర్ణం లెక్కల్లో తేడాలున్నాయని, వీటిపై దృష్టి పెట్టి నివేదికలు సరిచేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. తదనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువుల ప్రతిపా దనలు పొందు పర్చాలని ఆదేశించారు. వర్ష భావాన్ని తట్టుకొనే పంటల సాగువైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. దానివల్ల రైతుకు పంట నష్టాలు తగ్గి, మెరుగైన ఫలితాలు అందుతా యని సూచిం చారు. పంటలకు సోకే తెగుళ్ల విషయంలో రైతులకు సకాలంలో మెరుగైన సూచనలు, సలహాలు ఇస్తూ పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకో వాలని ఎమ్మెల్యే కాలవ ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ సహా య సంచాలకులు పద్మజ, నియోజకవర్గ పరిధిలోని మండల వ్యవసా య అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులతో ఏమ్మెల్యే

మాది ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే పాలన

జగన్ ది వెన్నుపోటు రాజకీయాలు - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపాటు

పెనుకొండ జూన్ 11 ప్రభాతవార్త

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలతో వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. వెన్నుపోటుకు జగన్ కేరాఫ్ అడ్రస్ గా ఉంటే, యువత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే పారదర్శక పాలనకు నిలు వెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబునాయుడు అని కొనియాడారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజల ఆకాంక్షల మేరకు సాగుతోందన్నారు. రెండేళ్లలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పట్టిస్తున్నారన్నారు. ఒకవైపు అమరావతి, మరో వైపు పోలవరం, ఇంకోవైపు రోడ్లు, కాలువలు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపనతో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని ఏపీ ప్రజలకు రుచి చూపిస్తున్నారన్నారు. పెనుకొండ నియోజక వర్గంలోనూ చరిత్ర చూడని అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అటు రాష్ట్రం లో నూ, ఇటు నియోజక వర్గంలోనూ రెండేళ్లలో కనివినీ ఎరుగని అభివృద్ధిని, సంక్షేమాన్ని అమలు చేశామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తరవాత జగన్ వ్యవహార శైలికి పొంతనే లేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ కుట్రలు, కుతంత్రాలు, కూల్చివేత లతో పాలన సాగిందన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేది కను జగన్ కూల్చివేయడం మరిచి పోలేని ఘటన అని అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ కుట్రలు మొదల య్యాయ న్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమ లను వెళ్లగొట్టాం న్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెం డర్ అంటూ నిరుద్యోగ యువ తను మోసగిం చారన్నారు. డీఎ స్సీలో అక్రమా లు జరగనుకున్నా బురదజల్లి మెరిట్ లిస్ట్ ఎంపికైన అభ్యర్థులను అవమా నిస్తు న్నాం న్నారు. రాయలసీమకే కాదు రాష్ట్రా నికి వెన్నుపోటు దారుడు జగనే అని మంత్రి సవిత మండిపడ్డారు. కరువు కాటకాలకు రాయల సీమ పేరుగా ంచిందని, సీఎం చంద్రబాబు రాకతో రాతనాలసీమ మారిందని మంత్రి సవిత తెలిపారు. రాయలసీమను హార్టీకల్చ ర్ హబ్‌గా, పారిశ్రామిక హబ్ గా, డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామ న్నారు. రాయలసీమలో యు ద్ధ విమానాల తయారీ పరిశ్రమతో పాటు రాయల్ ఇన్ ఫీల్డ్ ద్విచక్ర వాహన కంపెనీని సైతం సీఎం చంద్రబాబునాయుడు ఇమేస్ తోనే ఏర్పాట్టా యన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గానూ అభివృద్ధి చేస్తున్నామన్నారు.

డుతున్న మంత్రి సవిత

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జూన్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. మండ లంలోని జక్కల చెరువు గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలను గురువా రం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో ఎన్నో అభి వృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చే స్తూ, ఇవ్వని పథకాలను సైతం ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్లు ఎంకే చౌదరి, లక్ష్మీరంగయ్య, పెద్దఎత్తున టిడిపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు టిడిపిలో చేరిక : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌లు పేర్కొన్నారు. మండ లం లోని జక్కలచెరువు గ్రామంలో గురువారం మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్‌సిపికి చెందిన 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన సోమ శేఖర్, రమేష్, మురళి, హనుమం తయ్య, రంగస్వామి, శివశం కర్ తదితరులకు ఎమ్మెల్యే స్వయంగా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్య ంలో జరుగు తున్న అభి వృద్ధి మరియు సంక్షేమం, స్థానిక నాయకత్వం కార్యకర్తలకు ఇస్తున్న గౌరవం చూసి తాము పార్టీలో చేరామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరిస్తున్న దృశ్యం

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ముదిగుబ్బ మండలంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విస్తృత పర్యటన

- రీ సర్వే భూముల పరిశీలన నుంచి ఉపాధి హామీ పనులు, గ్రంథాలయం, యోగివేమన రిజర్వాయర్ వరకు ఆకస్మిక తనిఖీలు

ముదిగుబ్బ జూన్ 11 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం ముదిగుబ్బ మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థా యిలో అక్స్వీకంగా పరిశీలించారు. హూ రీసర్వే పనులు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పూడికతీత పనులు గ్రంథాలయ నిర్వహణ యోగివేమన రిజర్వాయర్లో మత్యాభివృద్ధి కార్యక్ర మాలను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రీ సర్వే భూముల పరిశీలన మండలంలోని మంగళమడక గ్రామం లో సర్వే నంబర్ 44 సంబంధించిన భూములను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. భూముల రికార్డులు ల్యాండ్ మ్యాప్ లో అడంగల్ ఎఫ్ఎం బి. వివరా లను అధికారులు సమక్షంలో పరిశీలించి రీ సర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అధికారులకు ఆదేశించారు. రైతుల భూముల సరిహద్దులను కచ్చితంగా గుర్తించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని రైతులకు న్యాయం జరిగేలా అధికా రులు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల తనిఖీ. మండల పరిధిలోని గుడ్డంపల్లి తండా సమీపంలో జలహారతి జల ధార కార్యక్రమం కింద చేపడుతున్న లూసి వంక లీడర్ ఛానల్ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శంకర్ నాయక్ పొలం నుంచి తిరుపాల్ ల్యాండ్ వరకు సుమారు ఒక కిలోమీటర్ మీద సాగుతున్న పను లను పరిశీలించి పనుల నాణ్యత పై అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. రాగి మాను చెరువు కింద ఉన్న 146 ఎకరాలు ఆయకట్టుకు నీరు అందేలా పనులను వేగవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం నీటి వనరుల సంరక్షణ భూగర్భ జలాల తెంపుదలకు అత్యంత ప్రాధాన్యత ప్రభుత్వం ఇస్తుందని అందులో భాగంగానే పూడికతీత పనులు చేపడుతు న్నట్లు కలెక్టర్ తెలిపారు. పనిచేస్తున్న కూలీలకు రోజువారి వేతనాలు చెల్లిం పులు పనుల లబ్బిత తదిత అంశాలపై ఆరా తీశారు. ఈ రోజు మొత్తం 85 మంది ఉపాధి హామీ కూలీలు పనులు పాల్గొన్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తిచేసే నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చ రించారు. మూసి వంక ఫీడర్ ఛానల్ ద్వారా నీరు గుండే పల్లి గ్రామ సమీపంలోని రాయమాను చెరువుకు చేరుకుంటుందని 29.33 ఎంసీఎఫ్టి సామర్థం కలిగిన ఈ చెరువు పూర్తిస్థాయిలో నిండితే దాదాపు 146 ఎకరాల రైతాంగానికి సాగునీటి సౌకర్యం లభిస్తుంది కలెక్టర్ వివరించారు దీంతో ఆ ప్రాంత రైతులకు విశేష ప్రయోజనం చేగుతుందని తెలిపారు. అనంతరం ముదిగు బ్బలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పుస్తకాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ను అందు బాటులో ఉంచాలని లైబ్రేరియన్ కు సూచించారు గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పాఠకులకు అనుకూల వాతావరణం కల్పించాలని ఆదేశి ంచారు. అనంతరం యోగి వేమన రిజర్వాయర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మత్స్య సంపద చేపల పెంపకం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ పరిధిలో మత్స్యకారుల సంఖ్య తక్కువగా ఉందని భవిష్యత్తులో కనీసం 1000 మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించేలా ప్రణాళికలు రూపొం దించాలని అధికారులకు ఆదేశించారు. చేపల ఉత్పత్తిని మరింత పెంచి మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్య సంపద పెంపు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు రాష్ట్ర జిడిపి వృద్ధికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి. జల వనరుల శాఖ డీఈ గురు ప్రసాద్. తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఉపాధి పనుల వద్ద కూలీలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గుడ్డంపల్లి తండా సమీపంలో ఫీడర్ ఛానల్ పూడికతీత పనులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్న కలెక్టర్

కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంటర్వ్యూలు రద్దు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త

జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ అనంతపురంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సేవా పునరుద్ధరణ ప్రక్రియ కోసం మళ్లీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలను కోవడం సరైన పద్ధతి కాదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇంటర్వ్యూలు రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు నల్లపల్లి విజయ్ భాస్కర్ మద్దతు పలికారు. విశ్వవిద్యాలయ అధికారుల నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా నమ్ముకుని, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వాములవుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న కాంట్రాక్టు అధ్యాపకులను మానసిక ఆందోళనకు గురిచేసేలా ఈ ఇంటర్వ్యూల నిర్ణయం ఉందన్నారు. ఇప్పటికైనా జెఎన్టియు యాజమాన్యంఉన్నతాధికారులు పునరాలోచించి, అధ్యాపకుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న ఈ ఇంటర్వ్యూల నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేయాలని నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.

వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారికి ఉచితంగా అధునాతన వినికిడి యంత్రం

- చిన్నారి జీవితంలో కొత్త వెలుగులు నింపిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 11 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలం జేకే పల్లికి చెందిన 15 ఏళ్ల బాలిక లీలావతి పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బం దుల కారణంగా సరైన చికిత్స పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటోం ది. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి రూ.77 వేల విలువైన అత్యాధునిక వినికిడి యంత్రాన్ని ఉచితంగా అందజేసే ందుకు చొరవ చూపారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాన్ని అందుకున్న లీలావతి ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి కూడా ధన్యవాదాలు తెలిపింది. లీలావతి తండ్రి మా ట్లాడుతూ, ఆర్థిక పరిస్థితులు సహకరించని సమయంలో రూ.77 వేల విలువైన వినికిడి యంత్రాన్ని తమ కుమార్తెకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకున్న ఎంపీ అంబికా లక్ష్మీనారా య ణ మానవతా దృక్పథాన్ని కొనియా డా రు. తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీకి, అలాగే రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృత జ్ఞత లు తెలియజేశారు. సమాజం లోని ని రు పేదలు, దివ్యాంగులు మరియు అవ సరమైన వారికి అండగా నిలుస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంపీ శ్రీ అంబికా లక్ష్మి నారాయణ గారు నిరం తరం కృషి చేస్తున్నారని స్థానికులు అభినందించారు.

బాధిత బాలికకు వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

కంబదూర్ షేక్ నబి రసూల్ చిరస్మనీయులు

అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో

కంబదూరు షేక్ నబి రసూల్ ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్తగా అనేక సాహిత్య, సామాజిక సేవలతోపాటు కళా రంగానికి విశేషమైన సేవలు అందించిన చిరస్మనీయులని ప్రముఖ సాహిత్య విమర్శకు లు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్. రాచపాలెం చంద్రశేఖ ర్ రెడ్డి అన్నారు. కంబదూర్ షేక్ నబి రసూల్ (74)అనారోగ్య కారణంగా నేటి అర్ధరాత్రి తనువు చాలించారు ఆయన లేని లోటు సాహిత్య సామాజిక రంగాలకు తీరని లోటు. ఆయన 1972 నుంచి 2003 వరకు రాష్ట్ర విద్యుత్ శాఖ సంస్థలో వివిధ హోదాలలో పని చేస్తూ అకౌంట్స్ ఆఫీసర్‌గా కళ్యాణ దుర్గంలో ఉద్యోగ విరమణ పొందారు. ఈయనకు నాటకాల అను భవం కూడా ఉండేది, బస్మాసురుడిగా నాటకాన్ని రక్తికట్టించే వారు. సాహి త్యం పట్ల ఎక్కువ మక్కువ ఉండేది, కమ్మని కంఠం నాకు లేదు అంటూనే మంచి కవిత్వాన్ని అందించిగానం చేసేవారు," కమ్మని కంఠం నాకు లేదు", " నిత్య నవనీతం నబి రసూల్ సుభాషితం" అను రెండు పుస్తకాల్ని ముద్రించి, అందించారు సాహిత్య రంగాలలో ముఖ్యంగా జిల్లా రచయితల సంఘంలో దాదాపు మూడు దశాబ్దాల పాటు శాశ్వత సభ్యుడిగా వివిధ హోదాలలో పనిచేశారు అలాగే ఈయన సామాజిక కార్యక్రవ ాలు విస్తృతంగా పాల్గొనే వారు కరోనా టైంలో రెడ్ జోన్ ప్రాంతా లకు వెళ్లి ఆహారము, కూరగాయలు, మాస్కులు పంపిణీ చేస్తూ నిరుపేదలకు అండగా ఉండేవారు. జమీయత్ ఉలేమా ఆధ్వర్యంలో అనంతపురంలో ముస్లిం నిరుపేదల గణాంకాలు సేకరించి అతి పేద ముస్లిం బాలురకు విద్యా, ఉపాధి, నిరాశ్రయులైన మహిళలకు ఉదార జీవన భృతి ఇప్పించే టటువంటి అనేక సేవలో అందించారు నిరంతరము సేవా దృక్పథంతో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారితో కలిసి సామాజిక సేవా కార్యక్రమాలలో కృషి చేసిన గొప్ప మానవతా మూర్తి. ఆయన పార్థవ దేహం ముందు కవులు, రచయితలు కంబదూర్ షేక్ నబి రసూల్ జోహార్ అంటూ నినాదాలతో నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత డాక్టర్ శాంతి నారాయ ణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, తెలుగు వెలుగు సాహిత్య సామా జిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, ఉమర్ అలీషా సాహిత్య సమితి అధ్య క్షులు షేక్ రియాజుద్దీన్, రచయితలు డాక్టర్ గిరిధర్ రాయ్, డాక్టర్ అంకె రామలిం గయ్య, డాక్టర్ జూటూరు షరీఫ్, గుడిపాటి సూర్యం, సామాజిక సేవకులు ఆశ్రయ అనాథాశ్రమం నిర్వాహకులు ఎర్రగుం ట్ల కృష్ణారెడ్డి, చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షులు చంద్రశేఖర్, బాలన్న, హెచ్.నాగలిం గమయ్య, దాసన్నకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ సాహితీ వేత్త కంబ దూర్ షేక్ నబి రసూల్ మరణం సాహితి లోకా నికి తీరనిలోటని రచయితలు కొనియాడారు. అదే విధంగా అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు, ప్రొఫెసర్ జి బాలసుబ్రమణ్యం, తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రంగస్వామి, మహా బోధి సాహిత్య వేదిక అధ్యక్షులు దాసన్నకృష్ణమూర్తి, పద్య కవి ఏలూరు యంగన్న, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు తదితరులు నివాళులర్పించారు.

షేక్ నబి రసూల్ (ఫైల్ ఫోటో)

రసూల్ భౌతికగాయాన్ని సందర్శించి నివాళులర్పించిన రచయితలు ప్రజాసంఘాల నాయకులు

శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా నిర్వహించిన వీడ్కోలు వేడుకలు

అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల లోకళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.ఎన్.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుకలు నిన్న, నేడు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహిం చా రు. దీనికి ముఖ్య అతిథిలుగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ, కరెస్పా ండంట్ డాక్టర్.పల్లె రఘునాథ రెడ్డి, శ్రీ బాలాజీవిద్యా సంస్థల డీన్ డాక్టర్.వై.సంతోష్ కుమార్ రెడ్డి వీరంతా కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా విచ్చేశారు.మొట్టమొదటిగా ఈ కార్యక్రమంలో పల్లె ఉమచిత్రపటానికి పూల దండ వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగాకళాశాలలలో బి.ఎస్సి హార్టికల్చర్ (హానర్స్) మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాల నుండి నాలుగు సంవత్సరాలు కోర్స్ పూర్తి చేసుకోని బయటకు వెళుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. అతిథులు మాట్లాడుతూ.. హార్టికల్చర్ కోర్స్‌కి మంచి డిమాండ్ ఉందని కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి బాగా కష్టపడి చదివి జాతి రత్నాలుగా మంచి పేరు ప్రాక్యతలు తెచ్చుకో వాలని విద్యార్థులుకి తెలియజేశారు. అంతేగాక రాష్ట్రములో అగ్రికల్చర్ కంటే హార్టిక ల్చర్ పంటలే రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కావున అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్ కోర్స్‌కి ఎక్కువ డిమాండ్‌ఉందని వారు తెలి యజేశారు. కావున ఇక్కడ చదివే ప్రతివిద్యార్థి హారి ట్టకల్చర్ కోర్స్‌లో బాగా జ్ఞా నంని సంపాదిం చుకొని రైతులకు చేదోడు వాదోడు గా వుండి భవిష్యత్తులో శాస్త్ర వేత్తలు అయి రైతులకు సూ చనలు సలహాలు ఇస్తూ తల్లిదండ్రులకి, ఈ కళాశాలకి మంచి పేరు ప్రాఖ్య తలు తీసుకొని రావా లని కార్యక్రమంకి విచ్చేసిన అతిథులు అంతా తెలియజే శారు. అంతేగాక సీనియర్ విద్యార్థులు వారి అనుభవాలు అందరితో పంచ ుకొంటూ చాలా బాధపడ్డారు. ఉపన్యాసం అనంతరం సాం స్కృతిక కార్యక్ర మాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు డాన్సులతో అదర గోడుతూ అందరిని ఉర్రుతలు ఊగించారు. దాదాపుగా ఈ కార్యక్రమాలు తెల్లవారు జామున 1 గంట వరకు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమల్లో బో ధన, బోధనేతర సిబ్బందితోపాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె రఘునాథరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి వీరభద్రున్ని దర్శించుకున్న ఐఏఎస్ ట్రైనీలు

లేపాక్షి, జూన్ 11 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని గురువారం ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శిం చారు. 2025 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ట్రైనీలు శ్రవణ్‌కు మార్‌రెడ్డి, హరిఓమ్ పాండ్య, క్షితిజ్ ఆదిత్యశర్మ, నమ్రత అగర్వా ల్, పవన్‌తేజ, ప్రియ, సుయాష్‌కుమార్, వెంకటేష్‌లకు ఆలయ ప్రాంగణంలో అర్చకుల బృందం వేదమంత్రాల నడుమ పూర్ణకు ంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం అధికారులు ఆలయంలోని దుర్గాదేవి అమ్మవారిని, వీరభద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ